రాజమండ్రి జైలు నరక కూపం!

- లెక్కకుమించి.. కిక్కిరిసి..
- ఎయిడ్స్‌రోగులకు దిక్కులేదు
- కనీస ప్రమాణాలకు పాతర
- వత్తిళ్ళతో ఖైదీలకు గుండె జబ్బులు

కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి: ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యల్తో రాజమండ్రి కేంద్ర కారాగారం మరోసారి వార ్తల్లోకెక్కింది. ఈ కారాగారంలో ప్రాణాంతక ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల సంఖ్యపై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇందుకు దారితీస్తున్న పరిస్థితుల్ని వివరం చాల్సిం దిగా ఆదే శించింది. దీంతో ఇప్పుడు రాజమండ్రి కారాగారంలో నెలకొన్న పరిస్థితులపై పలు వర్గాలు దృష్టిపెట్టాయి. గతకొంతకాలంగా ఈ కారాగారానికి నేరస్తుల తాకిడి అధికంగా ఉంది. ఇది గరి ష్టంగా 1200మందికి మాత్రమే సరిపోతుంది. కాగా ప్రస్తుతం ఇందులో 1500మందికి పైగా ఖైదీలున్నారు. ఇందులో అత్యంత భయంకర నేరగాళ్లు కూడా ఉన్నారు. అలాగే 110మందికిపైగా మానసిక వ్యాధిగ్రస్తులున్నారు. లెక్కల మేరకు 27మంది ఎయిడ్స్ రోగులున్నారు. ఈ కారాగారంలో వైద్య వసతుల్లేవు. నిబంధనల మేరకుండాల్సిన 30పడకల ఆసుపత్రి కనిపించదు. డ్యూటీ డాక్టర్లెవరూ విధులకు రారు. ఖైదీలకు ఏ చిన్నపాటి అస్వస్థత చేసిన తొలుత రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి అక్కడ్నుంచి కాకినాడ సామాన్య ఆసుపత్రికి తరలిస్తారు. 110మందికిపైగా మానసిక రోగులున్న ఈ కారా గారంలో నిబంధనల మేరకు మానసిక వైద్యనిపుణుడుండాలి. అలాగే హృద్రోగ నిపుణుడుండాలి. దాదాపు నెలకొకరు చొప్పున ఇక్కడ హృద్రోగంతో మరణిస్తున్నారు. ఇక్కడికి ఖైదీగా వచ్చిన తర్వాతే మానసిక స్థిమితాన్ని కోల్పోతున్నారు. ఇందుక్కారణం కారాగారంలోని పరిస్థితులే. కొందరు సీనియర్ ఖైదీలకు పోలీస్ అధికార్లు కూడా గులాములుగా మారుతున్నారు. వారు ఆడింది ఆటగా, పాడింది పాటగా చలమణి అవుతున్నది. కొత్త ఖైదీల్తో సపర్యలు చేయించు కుంటున్నారు. అంతేగాక లైంగికదోపిడీ కూడా అధికంగా ఉంటోంది. దీనిపై గతంలోనే పలు ఆరోపణలొచ్చాయి. కానీ అధికార్లు ఎప్పటికప్పుడు వాటిని ఖండిస్తున్నారు. కారా గారం లో విచ్చలవిడి శృంగారం యదేచ్ఛగా సాగుతోందంటూ గతం లో కొందరు ఖైదీలు మొరపెట్టుకున్నారు. తమనీ రొంపి నుంచి తప్పించాల్సిందిగా అధికార్లను వేడుకున్నప్పటికీ ఫలితంలేదు. కారాగార పర్యవేక్షకులు నిత్యం మొక్కల పెంపకం, పెట్రోల్ బంకు వ్యాపారం, ఖైదీలు తయారు చేసిన వస్తువుల విక్రయాలపై ప్రకటనలిచ్చి ప్రచారం పొందడం తప్ప అంతర్గత వ్యవహారాలపై ఉన్నతాధికార్లకు ఏ నాడూ నివేదించ డంలేదు. జైలు అంటే నిజమైన జైలుగానే దీన్ని పరిగణిస్తున్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నిర్ణీత విధానంలో ఆహార మివ్వాలి. నిర్దేశిత మందుల్ని క్రమం తప్పకుండా అందించాలి. కానీ అలాంటి వసతులేవీ ఈ కారాగారంలో లేవు. అలాగే సాధారణ ఖైదీలకు దూరంగా మానసిక రోగుల్ని ఉంచాలి. వారి పర్యవేక్షణకు ఆయాల్ని నియమించాలి. వారి వ్యాధుల నిర్ధారణతో పాటు పరిస్థితిని మెరుగుపర్చేందుకు వీలుగా నిపుణుల్ని నియమించాలి. కానీ ఈ కారాగారంలో తోటి ఖైదీల్తో సమానంగానే వీరికీ ఆహారాన్నందిస్తున్నారు. వారితో సమానంగానే వీర్ని చూస్తున్నారు. దీంతో మానసిక రోగులు తరచూ తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నారు. ప్రభుత్వాసు పత్రుల్లో చేర్చిన అనంతరం మరణిస్తున్నారు. కారాగారంలో ఒత్తిడి అధికంగా ఉంటోందన్న దాఖలాలనేకం ఉన్నాయి. నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యుల్ని చూసేందుకు ఖైదీల్ని అనుమతించరు. ఈ వ్యవహారంలో పెద్దెత్తున ముడుపులు తప్పడంలేదు. ఇక ఖైదీలకవసరమైన మందుల్ని కుటుంబ సభ్యులు అందించాలన్నా వేలమొత్తంలో చేతులు తడ పాల్సిందే. ఖైదీల్ని పరామర్శించేందుకొచ్చే వారి కుటుంబ సభ్యుల పట్ల కూడా అధికార్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలున్నాయి. ఇలాంటివే ఖైదీల్లో ఒత్తిళ్ళు పెంచు తున్నాయి. వార్ని హృద్రోగానికి గురి చేస్తున్నాయి.

ఖైదీలకు ఎయిడ్స్‌పై.. నేడు ఏపీ హైకోర్టుకు సూపరింటెండెంట్ నివేదిక

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఖైదీలకు ఎయిడ్స్ వ్యాధి సోకిన అంశంపై ఏపీ హైకోర్టుకు శుక్రవారం నాడు నివేదిక అందనుంది. రాజమండ్రి సెంట్రల్ జైలులో 27 మంది ఖైదీలకు హెచ్ఐవి సోకిన అంశాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఎవరెవరికి హెచ్ఐవి సోకిందన్న అంశంపై వారందరికి జరిపిన వైద్య పరీక్షల నివేదికలను కోర్టుకు అప్పగించాలని ఆదేశించడంతో సెంట్రల్ జైలు అధికారులు రికార్డులను తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇటీవల రాజమండ్రి జైలులో ఖైదీలకు వైద్యపరీక్షలు నిర్వ హించగా 27 మందికి ఈ ప్రాణాంతకవైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో జైలు అధికారులు ఆందోళనకు లోన య్యారు. ఒక ఖైదీ తనకు వ్యాధి సోకిందని తనకు బెయిల్ మం జూరు చేయాలని కోర్టుని అభ్యర్థించాక ఈ విషయం వెలుగు చూసింది. ఎంతమందికి ఏ విధంగా ఈ వ్యాధి సోకింది, జైలుకు రాక ముందే వ్యాధి ఉందా లేక జైలుకు వచ్చాక వారికి వ్యాధి సోకిందా..వంటి అనుమానాలను హైకోర్టు వ్యక్తం చేస్తు అందుకు సంబంధించిన సమగ్ర నివేదికను శుక్రవారం నాటికి కోర్టుకు అప్పగించాలని ఆదేశించింది.

ప్రమాణాలు పాటిస్తున్నాం

రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నాం. ప్రస్తుతం ఇందులో 27మంది ఎయిడ్స్ రోగులున్నారు. వీరిలో 19మంది ఇక్కడికి రాకముందే రోగగ్రస్తులు. ఇతరులకు వివిధ సందర్భాల్లో వైద్య పరీక్షలు నిర్వహించగా హెచ్ఐవి సోకినట్లు గుర్తించాం. వీరికి ప్రమాణాల మేరకు పౌష్టికాహారాన్నందిస్తున్నాం. ఖైదీల ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. జైల్లో 24గంటలూ సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేశాం.

రాజారావు, జైల్ సూపరింటెండెంట్

అధికార్ల వైఫల్యం

కారాగారంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరగడానికి అధికారుల వైఫల్యమే కారణం. ఇక్కడ సరైన వైద్య సదుపాయాల్లేవు. ఇక్కడ 110మంది మానసిక రోగులున్నారు. మానవహక్కుల సంఘం ఆదేశాలకను గుణంగా వీరిని ప్రత్యేకంగా చూడాలి. అలాగే 1200మందికి మాత్రమే సరిపడే వసతులిక్కడున్నాయి. ఇందులో 1500మందికి పైగా ఖైదీల్నుంచారు.

ముప్పాళ్ళ సుబ్బారావు,
మానవహక్కుల వేదిక అధ్యక్షులు

మహిళల నుంచి తిరుగుబాటు తప్పదు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మహిళలపై రోజు రోజుకు దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని టీపీసీసీ ప్రచార కమిటి చైర్మన్ విజయ శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షించాల్సిన పోలీసులే మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం.. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమె మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి మహిళల నుంచి తిరుగుబాటు తప్పదని గురువారం ఒక ప్రకటనలో ఆమె హెచ్చరించారు. 'ఆయుర్వేద వైద్య విద్యార్థుల ఆందోన సందర్భంగా మహిళా విద్యార్థులపై పోలీసులు అనుసరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఈ ఘటన చూశాక మహిళలు, విద్యార్థుల విషయంలో టీఆర్ఎస్ పాలకులకు ఎంత చులకనభావన ఉందో అర్థం అవుతోంది. పోలీసుల తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర పాలకులకు చీమ కుట్టినట్లు కూడా అనిపిం చడం లేదు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఏమైనాయి.' అంటూ విజయశాంతి దుయ్యబట్టారు.

పోలీసుల తీరు ఆక్షేపణీయం: వీహెచ్

ప్రాచీన ఆయుర్వేద, యూనాని వైద్య కళాశాలను చార్మినార్ నుంచి తరలించవద్దని ఏఐసీసీ కార్యదర్శి వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఆసుపత్రిని అక్కడి నుంచి తరలించొద్దని ఆందోళన చేసిన విద్యార్థినులపై మగ పోలీసులు అనుసరించిన తీరు ఆక్షేపనీయమని ఆయన అన్నారు. కళాశాల తరలింపుకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థినులను మగ పోలీసులు గిల్లడమే ఫ్రెండ్లీ పోలీసా..? అంటూ ఆయన ధ్వజమెత్తారు. గురువారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అంతకు ముందు ఆయూష్ కమిషనర్, స్పెషల్ కార్యదర్శిని కలిసి వైద్య కళాశాలను చార్మినార్ నుంచి తరలించొవద్దని విజ్ఞ ప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. యూనాని ఆసుపత్రి తరలింప, విద్యార్థినిలపై పోలీసుల అనుచిత ప్రవర్తనకు సంబంధించి అంశంపై అధికారులు కూడ తెలియదంటున్నారని ఆయన వివరించారు. ఈ విషయంపై ఎంఐఎం పార్టీ నేతలు ఎందుకు స్పందిం చడం లేదని ఆయన ప్రశ్నించారు. అసదుద్దీన్ ఓవైసీ ఫైట్ చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి మరమ్మత్తులు చేయాలన్నారు. రెండు అసెంబ్లీలు ఉండగా మరో అసెంబ్లీ అవసరమా..? అంటూ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని టీ పీసీసీ అధికార ప్రతినిధి ఇందిరాశోభన్ విమర్శించారు. గురువారం ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడదారు. యూనాని వైద్య విద్యార్థిని పట్ల అనుచితంగా వ్యవహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు.

పేదలకు వైద్యాన్ని దూరం చేసే కుట్ర

పేదవాడికి వైద్యాన్ని దూరం చేసే విధంగా నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు ఉందని టీ పీసీసీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. మెడికల్ కౌన్సిల్ రద్దు వెనుకు ప్రభుత్వానికి దురుద్దేశం ఉందని ఆయన విమర్శించారు. మోడ్రన్ మెడిసిన్‌ను ప్రొత్సహించ కుండా.. ఎవరో యోగా గురువు ఇచ్చే మందులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్ఎంసీ బిల్లు పక్కగా కర్పోరేట్ సంస్థలను కొమ్ము కాసే విధంగా ఉందన్నారు. పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే బిల్లుకు టీఆర్ఎస్ మద్దతు ఇవ్వడం దారుణమన్నారు.

కానిస్టేబుల్ పరమేశ్ సస్పెండ్



హైదరాబాద్ (చార్మినార్), ప్రభ న్యూస్ : చారిత్రక చార్మినార్ ఆయుర్వేద ఆసుపత్రిని తరలిం చవద్దంటూ బుధవారం ఆసుపత్రి ఆవరణలో వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న విద్యార్థిని ప ట్ల అసభ్యకరంగా వ్యవ హరించిన కానిస్టేబుల్‌ను నగర పోలీస్ కమిషనర్ సస్పెండ్ చేశారు. బుధవారం జరిగిన ధర్నా వీడియోను నిశితంగా పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ సదరు కానిస్టే బుల్ వ్యవహారశైలిని తప్పు బడుతూ గురువారం సస్పెండ్ చేయడమే కాక మొత్తం సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ దర్యాప్తునకు ఆదేశించారు. చార్మినార్ ఆయుర్వేదిక్ ఆసుపత్రిని పాతబస్తీ నుంచి తరలించవద్దంటూ వైద్య విద్యార్థులు ధర్నాకు దిగిన విషయం విదితమే. ధర్నా విషయాన్ని తెలుసుకున్న ఆయుష్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ వర్షిణి ఆసుపత్రికి రావడాన్ని పసిగట్టిన విద్యార్థులు ఆమె వాహనానికి అడ్డుపడి నిరసన వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో అరాచక పాలన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేసీఆర్ దృష్టిలో నిజాం మహారాజు అయితే టీఆర్ఎస్ దృష్టిలో కేసీఆర్ మహారాజు కావచ్చు కానీ, ప్రజలంతా అలా అనుకోవా లనుకోవడం అవివేకమని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధి ప్రకాష్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో నిరం కుశ పాలన సాగుతోందని, నిజాం రజాకార్ల దాష్టికాలు సాగు తున్నాయని మండి పడ్డారు. విద్యార్థినులతో పోలీసులు అసభ్యంగా ప్రవర్తించడం చూస్తుంటే పాలన ఎటు పోతుందన్నది అర్థం కావడం లేదన్నారు. నిజం పరి పాలనకు కేసీఆర్ పాలనకు తేడా లేకుండా పోతుందన్నారు. పోలీసులు నిర్దాక్షిణ్యంగా దాడులు చేసు ్న్నారన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసులు, టీఆర్ఎస్ నేతల దాడులు ఎక్కువయ్యాయన్నారు.. ప్రజాస్వామ్యంలో ఉద్యమాలు, నిరస నలు సహజమని విదేశీయుల పాలనలో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు.

కరెంట్ బిల్లులపై కఠిన చర్యలా?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి 'పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం' వలె కరెంట్ బిల్లులు కట్టకుంటే స్థానిక సంస్థలు, పంచాయితీలు, మునిసిపాలిటీలు, సర్పంచ్‌లు, చైర్‌పర్సన్‌తో పాటు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు హెచ్చరిక చేయడాన్ని 'పట్నం' తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. కేసీఆర్ నిజాం నిరంకుశ పోకడల నుంచి బయట పడి పరిపాలన సాగించాలని పట్నం ప్రధాన కార్యదర్శి డీజీ నర్సింహారావు డిమాండ్ చేశారు. ఇప్పటికీ హైదరాబాద్ వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డు, కార్పొరేషన్స్, మునిసిపల్ పట్టణాలకు రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ ప్రాపర్టీ ట్యాక్స్, నీటి సరఫరా బిల్లులు చెల్లించకుండా వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డాయని గుర్తు చేశారు. వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డుకే సుమారు రూ.750 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు.

ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా పర్వత్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎం పర్వత రెడ్డి ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిన బి భుజంగరావు జూలై 31న పదవీ విరమణ పొందిన నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం పర్వత రెడ్డిని ఎన్నుకున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందమ్ గౌడ్ గురువారం తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పర్వతరెడ్డి తెలిపారు.

బీసీలు రాజకీయ శక్తిగా ఎదగాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశంలో ఉన్న వెనుకబడిన తరగతుల వారు రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని బీసీ సంఘాల జేఏసీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం గురువారం విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగింది. సమావేశంలో జేఏసీ కన్వీనర్ కుందారపు గణేష్ చారి, ఎస్ దుర్గయ్య గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యామ్ కురుమ తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు 7న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభ ద్వారా బీసీలు రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందనే భావనను ప్రకటించనున్నట్టు తెలిపారు. రక్తం ఒక్కటే అనే నినాదంతో మహాసభలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

CLASSIFIED

CHANGE OF NAME

I, P. AKHIL S/o. Pentapati Ravi-sankar, R/o. H.No. 3-129/40/562A, Plot-562, Prudential Bank Colony, Jayabheri Park, Kompally, Hyderabad - 500014 have Changed my Name to **PENTAPATI AKHIL** for all purposes.

CHANGE OF NAME

I, P.AKHIL S/o. Pentapati Ravi-sankar, R/o. H.No. 3-129/40/562A, Prudential Bank Colony, Jayabheri Park, Kompally, Hyderabad-500014, (Bearing Passport **No: N1155881**) have Changed my Name to **PENTA-PATI AKHIL** for all purposes

చింతమడక స్కీంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయండి

- రాష్ట్ర ఖజానాపై అందరికీ సమాన హక్కుఉంటుంది: భట్టి విక్రమార్క
- 'కాళేశ్వరం-ముక్తేశ్వరం' ఎప్పుడు పూర్తి చేస్తారు: శ్రీధర్ బాబు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : సీఎం కేసీఆర్ సొంత గ్రామమైన చింతమడకలో ప్రతి ఇంటికి రూ. 10 లక్షలు ఇచ్చిన విధంగానే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కాంగ్రెస్ శాసన సభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. చింతమడక పథకమని నామ కరణం చేసి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఇచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించి ముందుకు రాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. గురువారం ఆయన అసెంబ్లీ ఆవరణలోని మీడియా హాల్లో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. పక్షపాతం లేకుండా రాగాద్వేశాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరికి న్యాయం జరిగే విధంగా పాలన అందిస్తానని ప్రమాణం చేసిన విషయాన్ని భట్టి గుర్తు చేశారు. రాష్ట్ర ఖజానా అనేది అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిదని, రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ఉన్న విషయాన్ని సీఎం గుర్తించాలన్నారు. రాష్ట్ర సొమ్మును పొందే హక్కు ప్రతి పౌరుడికి ఉందన్నారు. ఇంటింటికి ఇచ్చిన రూ. 10 లక్షలు కేసీఆర్ సొంత డబ్బు కాదని, ఫాంహౌజ్ నుంచి వచ్చినవి కూడా కాదని ఆయన భట్టి వ్యాఖ్యానించారు. ఆరోగ్యశ్రీ, ఎన్ఆర్ఈజీఎస్ తదితర పథకాలను ఏదో ఒక జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి.. ఆ తర్వాత రాష్ట్రం, దేశ వ్యాప్తంగా అమలు చేశారని, ఇప్పుడు కూడ రూ. 10 లక్షల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు మీడియాకు తీసుకెళ్లడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నదని, అయితే ఆ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ప్రతి ఎమ్మెల్యేకు ఇస్తామన్న హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని భట్టి నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు మీడియా ప్రతినిధులను తీసుకెళ్లాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అయితే ఆ ప్రాజెక్టు కింద భూ నిర్వాసితుల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు క ూడా తీసుకెళ్లాలనని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చెందిన ప్రాజెక్టు భూ నిర్వాసిలకు నష్టపరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన కాళేశ్వరం-ముక్తేశ్వరం ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.

ఏపీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్ విడుదల

అమరావతి, ఆంధ్రప్రభ : వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షల షెడ్యూల్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ఏకే మౌర్య గురువారం ప్రకటించారు. నోటిఫికేషన్ నెంబర్ 10 / 2018కి సంబంధించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టుల మెయిన్ పరీక్షలను అక్టోబర్ 22,23,24 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. అలాగే నోటిఫికేషన్ నెంబర్20 / 2018 కి సంబంధించిన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ మెయిన్ పరీక్షను అక్టోబర్ 24,25 తేదీల్లోను, నోటిఫికేషన్ నెంబర్ 23 /2018కి సంబంధించిన పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల మెయిన్ పరీక్షను నవంబర్ 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ నెంబర్ 26 / 2018కి సంబంధించిన డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టుల మెయిన్ పరీక్షను నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు, నోటిఫికేషన్ నెంబర్ 22 / 2018కి సంబంధించిన జూనియర్‌లెక్చరర్ పోస్టుల మెయిన్ పరీక్షను 2020 జనవరి 19,20,22,23 తేదీల్లో నిర్వహించనున్నారు. అలాగే గెజిటెడ్ పోస్టులకు సంబంధించిన (నోటిఫికేషన్ 14/2019) స్క్రీనింగ్ టెస ్ట మెయిన పరీక్షల తేదీలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించింది. అసిస్టెంట్ బీసీ,సోషల్,ట్రైబల్ వెల్ఫేర్‌ఆఫీసర్ పోస్టుల భర్తీకి స్క్రీనింగ్ టెస్ట్‌ను ఈనెల 11వ తేదీన, మెయిన్ పరీక్షను నవంబర్ 5,6 తేదీల్లో నిర్వహించనున్నారు. అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ మెయిన్ పరీక్షను నవంబర్ 6న నిర్వహించనున్నారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మెయిన్ పరీక్షను నవంబర్ 6,7 తేదీల్లోను, ఏపీ టౌన్, కంట్రీ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు సంబంధించిన మెయిన్ పరీక్షను నవంబర్ 6,7 తేదీల్లోను, అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టులకు నవంబర్ 6,7 తేదీల్లోను మెయిన్ పరీ క్షను నిర్వహించనున్నారు. టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పోస్టులకు నవంబర్ 6, 8 తేదీ ల్లోను, మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు నవంబర్ 6వ తేదీన మెయిన్ పరీక్ష ఉంటుంది. ఏపీ పోలీస్ ట్రాన్స్‌పోర్టులో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు నవంబర్ 6న మెయిన్ పరీక్ష నిర్వహించనున్నారు. నాన్ గెజిటెడ్ పోస్టులకు సంబంధించిన మెయిన్ పరీక్షల తేదీలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించింది.

యురేనియం తవ్వకాలపై ప్రజా ఉద్యమం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నల్లమల అడవుల్లో యురేనియం ఖనిజ నిక్షేపాల తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా ప్రజా ఉద్యమం నిర్మిం చాలని వామపక్షాలు, ప్రజా, పౌర హక్కుల సం ఘాల నేతలు నిర్ణయించారు. యురేనియం తవ్వ కాలకు అనుమతిస్తే అడవినాశనం అవ్వడమే కాక వన్యప్రాణుల సంరక్షణకు ఏళ్ళగా పడిన శ్రమ వృధా అవుతుందని, చెంచుజాతి అంతరించిపోయే అవ కాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులను కలుపు కుని ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవాలని వారు తీర్మానించారు. కేవలం తెలంగాణ రాష్ట్రా నికే పరి మితమవ్వకుండా నల్లమల అడవులు విస్తరించి ఉన్న గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల ప్రజలను కలుపుకుని ఉద్యమించాలని నిర్ణయిం చారు. వీలైనంత మేరకు సోషల్‌మీడియా, లఘు చిత్ర ప్రదర్శనలు, కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అలాగే నల్లమల ప్రాంతంలో పాదయాత్రలు, చెంచు పెంటలలో గ్రామస్థాయి కమిటీలు వేసి ఆది వాసీలను ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని నేతలు సూచించారు.

గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యురేనియం తవ్వకాల వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలోవామపక్షాలు, పౌర హక్కుల సంఘాలు నేతలు, అమ్రాబాద్ మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొని చర్చిం చారు. సిపిఐ రాష్ట్ర ఉప కార్యదర్శి బాలమల్లేష్ మాట్లాడుతూ.. యురేనియం తవ్వకాల వలన పర్యవరణం దెబ్బతినడమే కాకుండా నల్లమల అడవుల వెంబడి సాగుతున్న కృష్ణానది కలుషిత మవుతుందని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ నేత గోవర్ధన్ మాట్లా డుతూ.. వామపక్షాలు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు కలిసి విభేదా లకు తావులేకుండా యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా విశాల స్వభావంతో కూడిన ఉద్య మాన్ని నిర్మించాలని సూచించారు.

జూడాల దీక్షలు



హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఎన్ఎంసీ బిల్లుకు వ్యతి రేకంగా జూనియర్ డాక్టర్లు ఆమరణ నిరాహారదీక్షకు దిగా రు. గాంధీ ఆసుపత్రి వేదికగా తమ ఉద్యమాన్ని ఉదృతం చేశారు. బిల్లును సవరించే వరకు ఆందోళన కొనసాగి స్తామ ని ప్రకటించారు. ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రుల్లో రెండో రోజు కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వచ్చేవారిలో అధికంగా పేద వారే కావటంతో ఆందోళనల కారణంగా వారికి ఇబ్బంది కాకుండా ప్రత్యామ్నాయ చర్యలకు ప్రభుత్వ ఆదేశా లిచ్చింది. ఆయా ఆసుపత్రుల సూపరిండెంట్లు రంగంలోకి దిగారు. ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫె సర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,సీనియర్ రెసిడెంట్ వైద్యులను అందుబాటులో ఉండాలని ఆదేశాలిచ్చారు.

PHOTON CAPITAL ADVISORS LTD.
(CIN: L65910TG1983PLC004368)
Regd. Office: Plot # 90-A, Rd # 9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India.
Tel/Fax No: 9951339995,
Website: http://www.pcalindia.com,
E-mail Id: info@pcalindia.com

NOTICE

Notice is hereby given that a meeting of the Board of directors of the Company will be held on Tuesday, the 13th August, 2019 at 3:00 p.m. at the registered office of the Company situated at # Plot No.90-A, Rd No.9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India to consider and approve inter alia the unaudited standalone and consolidated financial statements of the Company for the quarter ended 30.06.2019.
Further details are available at the website of the Company and stock exchange i.e. www.bseindia.com

Sd/-
Tejaswy Nandury
Whole Time Director

Place: Hyderabad
Date: 31.07.2019

In10s
ఇన్‌టెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్
CIN: L30007TG1990PLC011510
నమోదిత కార్యాలయం : ఎ1, విక్రమ్‌పురి, సికింద్రాబాద్-500009.
ఫోన్ :91-40-44558585, ఫ్యాక్స్ : 91-40-27819040,
email : info@intense.in,
Website: www.in10stech.com

ప్రకటన

రెగ్యులేషన్ 29 మరియు రెగ్యులేషన్ 47ను అనుసరించి సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ ప్రకారము కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశము శుక్రవారం తేది 9 ఆగస్టు, 2019 కంపెనీ నమోదిత కార్యాలయం, వద్ద జరుగుతుందని నిర్ణయింపబడినది. 30 జూన్, 2019 తో అంతమైన త్రైమాసికం కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు మరియు ఇతర సాధారణ కార్యకలాపాలను పరిశీలించి మరియు రికార్డులోనికి తీసుకొనబడతాయని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
పైన తెలిపిన ప్రకటనను కంపెనీ వెబ్‌సైట్ www.in10stech.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.com లో చూడవచ్చును.

ఇన్‌టెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ తరుపున
సం/-
స్థలం : సికింద్రాబాద్ సి.కె. శాస్త్రి
తేది : 01-08-2019 మేనేజింగ్ డైరెక్టర్

రాజకీయ వలసలకు శ్రావణం సెంటిమెంట్

- బీజేపీ ఆఫీసుకు క్యూ కట్టిన నేతలు
- కాషాయ కండువా కప్పుకున్న మాజీ ఎంపీ గంగుల



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : రాజకీయ వలసలకు శ్రావణం సెంటిమెంట్‌గా మారింది. ఆషాఢం వెళ్తూ వెళ్తూ కాషాయ దళంలోకి మరికొందరు నేతలను తీసుకొచ్చింది. శ్రావణం రాకతో పార్టీ మారే నేతలు భారతీయ జనతా పార్టీ ఆఫీసుకు క్యూ కట్టారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు సమక్షంలో మాజీ ఎంపీ, టీడీపీ సీనియర్ నేత గంగుల ప్రతాప్ రెడ్డి గురువారం కాషాయ తీర్థం పుచ్చు కున్నారు. పసుపులేటి సుధాకర్ (కావలి జనసేన నుంచి పోటీ చేసిన అభ్యర్థి), కంచర్ల హరి ప్రసాద్ (రిటైర్డ్ ఇన్ కమ్ టాక్స్ కమిషనర్), డి.వెంకయ్య (టీడీపీ చిత్తూరు ఓబీసీ సెల్ సెక్రెటరీ), సి.చంద్రప్ప (బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ -శ్రీకాళహస్తి) షేక్ నిజా ముద్దీన్, మాజహర్ భేగ్ తదితర నేతలు ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పుకున్నారు. చేరికల అనంతరం మురళీధర్ రావు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందు తోందని, అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలనే సదుద్దేశంతో పలువురు నాయకులు బీజేపీలో చేరుతు న్నారని చెప్పుకొచ్చారు. వైసీపీకి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడమే లక్ష్యంగా బీజేపీ తీర్థం పుచ్చుకుంటున్నారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేరికలను ప్రోత్సహిస్తున్నామని మురళీధర్ రావు వివరించారు.

కమల దళంలో చేరిన గంగుల ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... దేశ పురోగతిపై బీజేపీ దృక్పథం నచ్చి బీజేపీలో చేరామని చెప్పుకొచ్చారు. దేశ ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కాంక్షిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీలు లేవని, వైసీపీకి ప్రత్యామ్నాయ శక్తిగా రాష్ట్రంలో ఎదుగుతామని ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు ప్రాంతీయ పార్టీలలో ఇమడలేక, కార్యకర్తల అభి ప్రాయంతోనే బీజేపీలో చేరానని ఆయన వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ మాత్రమే ప్రత్యా మ్నాయ పార్టీగా అవతరించబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీలో ఉన్న తన తమ్ముడు కొడుకు బ్రిజేంద్ర నాథ్ రెడ్డికి మద్దతు ఇచ్చానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల మీద తనకు అంతగా గురి కుదరలేదని, అందుకే బీజేపీని ఎంచుకున్నానని గంగుల ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసి తెలంగాణా సచివాలయం కూల్చివేత వ్యవహారంపై ఫిర్యాదు చేసిన పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు వివేక్ గురువారం ఆంధ్రప్రదేశ్ భవన్‌లో కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వెళ్లారు. ఆయన కూడా ఆషాఢం సెంటిమెంట్‌తోనే బీజేపీ చేరలేదనే చర్చ జరిగింది.

AISHWARYA TECHNOLOGIES AND TELECOM LIMITED
(Formerly known as Aishwarya Telecom Limited)
Registered office: 1-3-1026&1027, Singadikunta, Kawadiguda, Hyderabad- 500 080

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడే రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలంగా తెలియజేయునది ఏమన గా 30.06.2019తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను పరిశీలించుట మరియు ఆమోదించుటకు కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం శుక్రవారం 09.08.2019న సా॥4.00గం.లకు కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద జరుగును.
సదరు ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.aishwaryatechtele.com మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ www.bseindia.com వద్ద కూడా అందుబాటులో కలదు.

For AISHWARYA TECHNOLOGIES AND TELECOM LIMITED
sd/- D. Venkateswara Rao
Wholetime Director & CFO
DIN : 03616715
Place : Hyderabad
Date : 01st Aug. 2019

Divi's Laboratories Limited
CIN: L24110TG1990PLC011854
Regd. Office: 1-72/23(P)/DIVIS/303, Divi Towers, Cyber Hills, Gachibowli, Hyderabad – 500 032. Ph: 040-23786300
E-mail: mail@divislabs.com URL: www.divislabs.com

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 29 మరియు 47 (1)(ఎ)నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 30 జూన్, 2019తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం శనివారం 10 ఆగస్టు, 2019న జరుగనున్నది.
ఈ సమాచారము కంపెనీ యొక్క వాటాలు లిస్ట్ చేయబడిన బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) పైన కూడా అందుబాటులో ఉన్నవి మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.divislabs.com) పైన కూడా అందుబాటులో ఉన్నవి.

For Divi's Laboratories Limited
Dr. Murali K. Divi
Chairman & Managing Director
Place : Hyderabad
Date : 01 August, 2019